

2లో

## వైయస్సార్ కాంగ్రెసు కి రాజీనామా దిశగా డా.ఏలూరి

RK అగ్ని న్యూస్
The Power Of Truth
9441533080 - 8309890844
జనవరి : 07 ఆదివారం సంపుటి : 28 సంచిక : 05

## గోశాల కు స్థలం కేటాయించిన ప్రభుత్వం



### - ఎమ్మెల్యే కేపీ కృషి అభినందనీయం అంటున్న గో సేవకులు

అగ్ని న్యూస్, మార్కాపురం: మార్కాపురం ప్రాంతంలోని గో సంపదను సంరక్షించడానికి మార్కాపురం శాసనసభ్యులు కెపి నాగార్జున రెడ్డి చేసినటువంటి కృషి ఫలితంగ రాష్ట్ర ప్రభుత్వం మార్కాపురానికి గోశాలను కేటాయించడం జరిగింది. ఎమ్మెల్యే గౌరవాధ్యక్షులుగా, మున్సిపల్ చైర్మన్ అధ్యక్షులుగా, ఉపాధ్యక్షులుగా పి ఎల్ పి యాదవ్, గుంటక వనజాక్షి ప్రధాన కార్యదర్శిగా ఏర్పాటు కాబడినటువంటి శ్రీ లక్ష్మీ చెన్నకేశవ గోశాల కమిటీ సభ్యులు శాసన సభ్యుల తో సంప్రదింపులు జరిపి, మార్కాపురం ప్రాంతంలో గోశాల నిర్మాణం చేయడం ద్వారా అనేకమంది భక్తులకు సెంటిమెంట్ గా బాగుంటుందని చెప్పారు. వీధుల వెంట తిరుగుతున్న ఆవులు, ప్రజల జీవనానికి అనేక ఇబ్బందులు కల్పిస్తున్న విషయాన్ని కూడా శాసనసభ్యుల వారికి తెలియజేయడం జరిగింది. 2లో

## ఐ ప్యాక్ ముఖ్య ప్రతినిధితో జంకె భేటీ



అగ్ని న్యూస్, మార్కాపురం: ప్రకాశం జిల్లా వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు, మార్కాపురం మాజీ ఎమ్మెల్యే జంకె వెంకట రెడ్డి శనివారం ఐ ప్యాక్ ముఖ్య ప్రతినిధితో సమావేశం అయినట్లు సమాచారం. తాడే పల్లి కి రమ్మని కబురు రావడం తో జంకె వెంకటరెడ్డి హుటాహుటిన బయలుదేరి వెళ్లారు. మార్కాపురం అసెంబ్లీ నియోజక వర్గం నుంచి వచ్చే ఎన్నికల్లో పోటీ చేసేందుకు జంకె వెంకటరెడ్డి ప్రయత్నాలు చేస్తున్నారు. ఈ క్రమంలో ఇటీవలే సిఎం జగన్ మోహన్ రెడ్డి తో , జంకె వెంకటరెడ్డి భేటీ అయ్యారు. ప్రస్తుత ఎమ్మెల్యే కేపీ నాగార్జున రెడ్డి తో మాట్లాడాక,మళ్ళీ పిలిచింది మాట్లాడుతాం అని జంకె వెంకటరెడ్డి ని పంపించారు. సిట్టింగ్ ఎమ్మెల్యే కేపీ నాగార్జున రెడ్డి ని పిలిపించగా, తన తండ్రి అనారోగ్యంతో వైద్యశాల లో ఉన్నారని, రెండు రోజుల తరువాత వచ్చి కలుస్తా అని అన్నట్లు సమాచారం. అయితే ఈ లోపు నే మరోసారి జంకె వెంకటరెడ్డి ని ఐ ప్యాక్ ప్రతినిధి పిలిపించడం రాజకీయ వర్గాల్లో సంచలనం సృష్టిస్తోంది.

## యర్రగొండపాలెం ఇన్చార్జి తాటిపర్తిని సన్మానించిన

### సర్పంచ్ దుగ్గెంపూడి వెంకట్ రెడ్డి



అగ్ని న్యూస్,యర్రగొండపాలెం: నూతనంగా వైఎస్సార్ సీపీ యర్రగొండపాలెం ఇన్చార్జిగా నియమితులైన తాటిపర్తి చంద్రశేఖర్ కి ఆ పార్టీ నాయకులు అభినందనలు తెలిపారు. ఇన్చార్జిగా నియమితులైన తర్వాత స్వగ్రామంసింగరాయకొండవచ్చిన తాటిపర్తి చంద్రశేఖర్ ని స్టేట్ ఇరిగేషన్ డైరెక్టర్, పెద్దారవీడు మాజీ జెడ్పిటిసి దుగ్గెంపూడి వెంకటరెడ్డి,ఎర్రగొండ పాలెం నియోజకవర్గ పార్టీ శ్రేణులు, గజమాలతో సత్కరించారు. దుగ్గెంపూడి వెంకట రెడ్డి తో పాటు యర్రగొండపాలెం నియోజకవర్గ ఇంచార్జి గా నియమితులైన తాటిపర్తి చంద్ర శేఖర్ ని కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా చంద్రశేఖర్ మాట్లాడుతూ పేదల సంక్షేమం కోసం, వైఎస్సార్ సీపీ బలోపేతానికి చేస్తున్న కృషిని సిఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డి గుర్తించి యర్రగొండపాలెం ఇన్చార్జిగా నియమించడం ఆనందంగా 2లో

## పలు అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొన్న ఎమ్మెల్యే అన్నా



- శస్త్ర చికిత్స అనంతరం తొలిసారిగా జనం నడుమ బిజీబిజీగా గడిపిన ఎమ్మెల్యే
- నెమలిగుండ్ల రంగస్వామి వారిని దర్శించిన ఎమ్మెల్యే అన్నా
- మేడంవారిపల్లె సబ్ స్టేషన్ నిర్మాణానికి భూమిపూజ చేసిన ఎమ్మెల్యే అన్నా
- ఎమ్మెల్యే అన్నానే వైసీపీ అభ్యర్థి అంటూ హెూరేత్తిన నాయకులు,అభిమానులు
- కొమరోలులో ఉజ్వల గ్యాస్ కనెక్షన్ల పంపిణీలో పాల్గొన్న ఎమ్మెల్యే అన్నా

3లో

## నేడు అయోధ్య శ్రీరామ చంద్రుని అక్షింతలు ఇంటింటా పంపిణీ



అగ్ని న్యూస్,మార్కాపురం: గత 700 సంవత్సరాల నుండి సమస్యాత్మకంగా మిగిలి ఉన్న అయోధ్య రామ జన్మభూమి విషయం పరిష్కారమై జనవరి 22వ తేదీన అయోధ్య లో శ్రీరామచంద్రుని ప్రతిష్ట సందర్భంగా దేశ వ్యాప్తంగా కుల మతాలకు అతీతంగా ఉత్సవాలు జరుగుచున్నాయని, ఈ కార్యక్రమంలో భాగంగా శ్రీ శిరిడి సాయిబాబా మందిరం నెహ్రూ బజార్ ఆధ్వర్యంలో మేళ తాళాలతో రాముల వారి భజనతో భక్తులు శ్రీరామచంద్రుని నామ జపంతో ఊరేగింపుగా ఆదివారం శ్రీరామ చంద్రులవారి అక్షింతలు ఇంటింటా పంపిణీ కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో అందరూ పాల్గొని విజయవంతం చేయాలని మందిర ప్రధాన కార్యదర్శి, గోపాలుని హరిహరరావు కోరారు. గాంధీ బజార్, నెహ్రూ బజార్ ,పాండురంగ స్వామి బజార్,పేరం బజార్ వీధులలో శ్రీ రామచంద్రుని అక్షింతలు, అయోధ్య రామాలయం చిత్రపటం, కరపత్రములు పంపిణీ చేయబడుననీ కార్యక్రమం జయప్రదం చేసి శ్రీ రామచంద్రుని అనుగ్రహం పొందాలని తెలిపారు. పంపిణీ చేయబడిన అక్షింతలను జనవరి 22 వ తేదీ ప్రతిష్ట మహోత్సవం రోజున ఇంటిల్లిపాది స్నానము పూజ ఆచరించి శిరస్సుపై చల్లుకొనవలని, ఆరోజు రాత్రి ప్రతి ఇంటి నందు 5 దీపాలు వెలిగించి మిగిలిన అక్షంతలను భవిష్యత్తులో జరుగు శుభ కార్యక్రమంలకు ఉపయోగించుకోవాలని గోపాలుని హరి హర రావు తెలిపారు.

పంతులు
మెస్
యన్.యస్.నగర్, మార్కాపురం
టి.శివకేశవ
9885934854, 6281798511

## వైయస్సార్ కాంగ్రెసు కి రాజీనామా దిశగా డా.ఏలూరి

అగ్ని న్యూస్,మార్కాపురం:మార్కాపురం ప్రాంతానికి చెందిన డాక్టర్ ఏలూరి రామచంద్రారెడ్డి, వైయస్సార్ కాంగ్రెసు పార్టీ కి రాజీనామా చేసే యోచనలో ఉన్నట్లు తెలుస్తోంది. వైయస్సార్ కాంగ్రెసు పార్టీ లో ఒంటెద్దు పోకడల పట్ల విరక్తి కలగడంతో పాటు, మార్కాపురం ప్రాంతానికి ఆశాజ్యోతి అయిన పూలసుబ్బయ్య వెలుగొండప్రాజెక్టు పూర్తి చేయకపోవడం, మార్కాపురం కేంద్రం గా జిల్లా ఇవ్వకపోవడం వంటి కారణాల వల్ల ఏలూరి, పార్టీ ని వీడే ఆలోచనలో ఉన్నట్లు సమాచారం. ఒకటి రెండు రోజుల్లో పార్టీ ని వీడే అంశం బహిర్గతం అయ్యేటట్లు కనిపిస్తుంది.వైకాపా ను వీడిన తర్వాత ముఖ్యమైన అనుచరులు, మిత్రులతో చర్చించి,వేరే పార్టీలోకి వెళ్లే అవకాశాలు ఉన్నట్టు సమాచారం. డా.ఏలూరి గతంలో కాంగ్రెస్ పార్టీ తరపున ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేసి ఓడిపోయారు. వైకాపాలో చురుగ్గా ఉంటూ, హైదరాబాద్ లో ఫార్మాస్యూటికల్ పరిశ్రమ నిర్వహిస్తున్నారు. పార్టీ ని వీడే అంశం పై డాక్టర్ ఏలూరి ని వివరణ కోరగా, త్వరలోనే స్పందిస్తానని చెప్పడం గమనార్హం.

## గోశాల కు స్థలం కేటాయించిన ప్రభుత్వం

పట్టణంలో గోవుల యజమానులు ఉన్నప్పటికీ, వీధుల వెంట వదిలివేయడం తో ప్రమాదాలు సంభవించి తీవ్ర రక్త గాయాలైన పరిస్థితులు నెలకొన్నాయి. తీవ్రమైన అనారోగ్యానికి గురైనటువంటి గోమాతలకు ఏకంగా ఎమ్మెల్యే దగ్గరుండి వాటికి శస్త్ర చికిత్సలు కూడా చేయించినటువంటి పరిస్థితులు ఉన్నాయి. అయితే ప్రత్యక్షంగా మార్కాపురం పట్టణంలో వీధుల వెంట తిరుగుతూ ప్రజల కు తీవ్ర అసౌకర్యాన్ని కలిగిస్తూ ఎక్కడబడితే అక్కడ మలమూత్రాలువిసర్జిస్తున్నటువంటి ఆవుల ద్వారా ట్రాఫిక్ కూడా తీవ్ర అంతరాయం అయినటువంటి పరిస్థితులను, ఆటోలు బస్సుల వంటి వాటి వల్ల గోమాతలు గాయపడి ఇబ్బందులు పడుతుంటే శాసనసభ్యులు స్పందించి ప్రభుత్వంతో అనేక స్థాయిలో ఉన్నటువంటి అధికారులతో మాట్లాడుతూ కొండేపల్లి దారిలో ఉన్నటువంటి దేవాదాయ ధర్మాదాయ శాఖ వారి భూమిలో గోశాలను ఏర్పాటు చేయుటకు కృషి సలిపారు. వారి యొక్క కృషి ఫలితంగా గోవులకు రక్షణ కోసం ఒక గోశాలను ఏర్పాటు చేయబోతున్న సందర్భాన్ని మార్కాపురం ప్రజలు ఎంతోసంతోషంతో శాసనసభ్యుల వారిని పత్రికా ముఖంగా, సోషల్ మీడియా పరంగా అభినందించారు.

## యర్రగొండపాలెం ఇన్చార్జి తాటిపర్తిని సన్మానించిన సర్పంచ్ దుగ్గెంపూడి వెంకట్ రెడ్డి

ఉందన్నారు. తనపై సీఎం వైఎస్ జగన్ ఉంచిన నమ్మకాన్ని వమ్ము చేయనని, యర్రగొండపాలెం అభివృద్ధికి కృషి చేస్తానని చెప్పారు. తన నియామకానికి సహకరించిన ఒంగోలు ఎమ్మెల్యే బాలినేని శ్రీనివాసరెడ్డి కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. తనకు శుభాకాంక్షలు తెలిపిన ఎర్రగొండపాలెం నియోజకవర్గ, పెద్దారవీడు మండల నాయకులు, కార్యకర్తలకి తాటిపర్తి చంద్రశేఖర్ కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ ఉపాధ్యక్షులు తోకల ఆవులయ్య యాదవ్, మండల కార్యవర్గ సభ్యులు వెన్నా శివ కృష్ణారెడ్డి, మండల సర్పంచుల సంఘం అధ్యక్షులు పాలగిరి వెంకట రామాంజి రెడ్డి,ఉపాధ్యక్షులు గుడ్డేపోగు రమేష్,భారీగా ఎర్రగొండపాలెం పార్టీ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు

## భాష్యం స్కూల్ లో ముందస్తు సంక్రాంతి సంబరాలు



అగ్ని న్యూస్, మార్కాపురం: స్థానిక భాష్యం స్కూల్లో ముందస్తు సంక్రాంతి సంబరాలు ప్రిన్సిపల్ కెవి నాగరాజు ఆధ్వర్యంలో శనివారం వైభవంగా నిర్వహించారు. సంక్రాంతి పెద్ద పండుగని, సంక్రాంతి మూడు రోజులపాటు జరుపుకుంటారని భోగి రోజు చిన్నపిల్లలకు భోగి పళ్ళు పోయడం, సంక్రాంతి రోజు సూర్యుడు మకర రాశిలోకి ప్రవేశించడం, కనుమ రోజు పశువులను పూజించడం జరుగుతుందన్నారు. ముగ్గుల పోటీలు నిర్వహించి బహుమతులు అందజేశారు. కోడిపందేలు, డూ డూ బసవన్న ఆటలు, విద్యార్థులు సంప్రదాయ బద్ధమైన వస్త్రధారణలో ప్రత్యేక ఆకర్షణగా నిలిచి గ్రామీణ వాతావరణాన్ని తలపింప చేశారు. విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాల ద్వారా అలరించారు.ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ ఎం సుబ్బారెడ్డి లిటిల్ చాంప్స్ ఇన్చార్జి ఎన్ హేమ సుధా, ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# బెదిరింపులకు నిర్బంధాలకు లొంగేది లేదు



## - సిఐటియు జిల్లా నాయకులు సోమయ్య

అగ్ని న్యూస్,మార్కాపురం: గత 11 రోజులుగా మున్సిపల్ కార్మికుల సమ్మె చేస్తున్న కూడా ప్రభుత్వం స్పందించకుండా సమస్యలు పరిష్కారం చేయకుండా కార్మికులను విధుల్లోకి చేరి సమ్మె విరమించాలని అధికారులు ఒత్తిడి చేయడాన్ని సిఐటియు జిల్లా నాయకులు సోమయ్య ఖండించారు. 12వ రోజు సమ్మె సందర్భంగా మున్సిపల్ కార్యాలయం గేట్ మూసివేసి ముట్టడి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇంజనీరింగ్ కార్మికుల సమస్యలు వెంటనే పరిష్కారం చేయాలని ఇంజనీరింగ్ కార్మికులకు హెల్త్ అలవెన్స్ బెనిఫిట్స్ ఇవ్వాలని కోరుతూ  మున్సిపల్ కార్యాలయం మూసివేసి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా పాల్గొన్న సోమయ్య మాట్లాడుతూ వెంటనే మున్సిపల్ కార్మికుల సమస్యలు పరిష్కారం చేయాలని సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని, అన్ని తరగతుల కాంట్రాక్ట్ కార్మికులకు గ్రాటివిటీ అమలు చేయాలని కనీస వేతనం అమలు చేయాలని సుప్రీంకోర్టు ఆదేశాలు ఇచ్చినా కూడా ఈ ప్రభుత్వాలకు పట్టడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. సుప్రీంకోర్టు బెయిల్ మంజూరుతోనే జగనోమ్హన్ రెడ్డి, జైలు నుంచి బయటకు రావడం జరిగిందని , తవు బెయిల్ విషయంలో సుప్రీంకోర్టు తీర్పును అమలు చేస్తున్నారని కానీ కార్మికుల విషయంలో ఎందుకు సుప్రీంకోర్టు తీర్పును అమలు చేయడం లేదని ఈ సందర్భంగా ప్రశ్నించారు. వెంటనే సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని గ్రాడ్యుటి అమలు చేయాలని కార్మికులను బెదిరించడం మానుకోవాలని ఈ సందర్భంగా వారు డిమాండ్ చేశారు. ఈ మున్సిపల్ కార్యాలయం ముట్టడి కార్యక్రమంలో మున్సిపల్ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షులు కే సుబ్బరాయుడు, మార్కాపురం ఇంజనీరింగ్ కార్మికులు గొట్టం హరికృష్ణ, ఎస్కే ఇమాంస, తప్పెట్ల శ్రీనివాసులు, నక్క శ్రీనివాసులు, గురజాల తిరుమలయ్య ,పాప బత్తిన శివ కృష్ణ, టి శ్రీనివాసులు గురునాథం, నందం వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

# పలు అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొన్న ఎమ్మెల్యే అన్నా




అగ్ని న్యూస్, గిద్దలూరు: ప్రతి నిత్యం, నిరంతరం జనంతో మమేకమై పర్యటనలు చేసే గిద్దలూరు ఎమ్మెల్యే అన్నా రాంబాబు, శస్త్ర చికిత్స అనంతరం తిరిగి శనివారం  ప్రజాక్షేత్రంలోకి వచ్చారు. ముందుగా ఎమ్మెల్యే అన్నా ఇంటి ఇలవేల్పు అయిన రాచెర్ల మండలం జే. పి. చెరువు గ్రామ సమీపంలో వెలసిన శ్రీ నెమలిగుండ్ల రంగనాయక స్వామి వారిని దర్శించుకున్నారు. అనంతరం నెమలిగుండ్ల క్షేత్రంలో వేద పండితులు సారథ్యంలో నిర్వహిస్తున్న ఏకోత్తర సహస్ర కళశాభిషేక మహా సుదర్శన యాగంలో పాల్గొన్నారు. అనంతరం ఆలయ ప్రాంగణంలో ఎమ్మెల్యే అన్నా ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ ట్రస్ట్ బోర్డ్ చైర్మన్, ఈఓ, అర్చకులు  ఎమ్మెల్యే అన్నాకు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. అనంతరం వేద పండితుల ఆశీర్వాదం అందుకున్నారు.

### సబ్ స్టేషన్ భూమి పూజ మహోత్సవం లో పాల్గొన్న ఎమ్మెల్యే అన్నా

రాచర్ల మండలం మేడంవారిపల్లె గ్రామంలో కొత్తగా మంజూరైన 33/11 కె.వి విద్యుత్ సబ్ స్టేషన్ నిర్మాణానికి ఎమ్మెల్యే అన్నా రాంబాబు పాల్గొని శనివారం భూమిపూజ  నిర్వహించారు. ముందుగా మండల వైస్సార్ సీపీ నాయకులు, కార్యకర్తలు, స్థానిక ప్రజలు ఆయనకు ఘన స్వాగతం పలికారు.

### - ఉజ్వల గ్యాస్ కనెక్షన్ ల పంపిణీ లో పాల్గొన్న ఎమ్మెల్యే అన్నా

కొమరోలు మండల కేంద్రంలో నూతనముగా ఏర్పాటు చేసిన ఇండేన్  గ్యాస్ ఏజెన్సీ ని గిద్దలూరు శాసన సభ్యులు అన్నారాంబాబు ప్రారంభించారు. అనంతరం ఉజ్వలగ్యాస్ కనెక్షన్లను లబ్ధిదారులకు పంపిణీ చేశారు.

### - అడుగడుగునా ఎమ్మెల్యే అన్నాకు నీరాజనాలు పలికిన ప్రజలు

అనారోగ్య కారణాలతో కొన్ని రోజులుగా విశ్రాంతి తీసుకున్న రాంబాబు తిరిగి ప్రజల మధ్యకు రావడంతో వైఎస్సార్సీపీ కార్యకర్తలు ఆయన అభిమానులు ఉత్సాహభరితులయ్యారు. ఆయనకు ఘన స్వాగతం పలికారు. ఆయనను ఆప్యాయంగా పలకరిస్తూ.. ఆరోగ్యం గురించి అడిగి తెలుసుకున్నారు. రాబోయే ఎన్నికల్లో గిద్దలూరు వైసీపీ అభ్యర్థి గా అన్నా మీరే పోటీ చేయాలనీ పలువురు నాయకులు, అభిమానులు ఎమ్మెల్యే అన్నా కు మద్దతూ తెలుపుతూ హొరేత్తించారు.



# నీటి బిల్లులు మంజూరు చేయించండి

## - కలెక్టర్ ను కోరిన తాటిపర్తి

అగ్ని న్యూస్, ఒంగోలు: నీటి బిల్లులు మంజూరు చేయించాలని నియోజక వర్గం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జిగ నియమితులైన తాటిపర్తి చంద్రశేఖర్ జిల్లా  కలెక్టర్ దినేష్ కుమార్ ను కలిసి కోరారు. ఒంగోలు లోని ప్రకాశం భవనం లో శనివారం ఆయన కలెక్టర్ ను మర్యాదపూర్వకంగా కలిసి ఎర్రగొండపాలెం నియోజక వర్గం లోని నీటి బిల్లుల సమస్యలు, పలు అభివృద్ధి కార్యక్రమాలు పట్ల సహకరించాలని కోరడం జరిగింది. అనంతరం తాటిపర్తి చంద్రశేఖర్ ప్రకాశం జిల్లా ఎస్పీ మలిక గర్గ్ ను మర్యాదపూర్వకంగా కలిశారు.

ప్రపంచం ఇప్పుడు మీ చేతిలో : అగ్ని దిన పత్రికలో  మీ ఇష్టమైన వారికి జన్మదిన  శుభాకాంక్షలు తెలపండి
కేవలం 499/- మాత్రమే only soft copy

## పోటీలలో సత్తా చాటి పేరు నిలపాలి



అగ్ని న్యూస్,మార్కాపురం: ఆడుదాం ఆంధ్రా పోటీలలో సత్తా చాటాలని కమీషనర్ రవీంద్ర తెలిపారు.రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మంగా తీసుకున్న ఆడుదాం ఆంధ్ర క్రీడా దుస్తులను మున్సిపల్ కమిషనర్ ఆర్ రవీంద్ర, కౌన్సిలర్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ సచివాలయ స్థాయిలో పాల్గొని మండల స్థాయికి ఎంపిక అయిన టీమ్ మండల స్థాయిలో కూడా సత్తా చాటి జిల్లా, రాష్ట్ర స్థాయిలో కూడా విజేతలుగా నిలిచి మునిసిపాలిటీ పేరును నిలబెట్టాలని కమీషనర్ ఆర్ రవీంద్ర తెలిపారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు కసెట్టి నగేష్ కుమార్, దారి వేముల హర్షిత, వైసిపి నాయకులు షేక్ కరీంసా,షేక్ హబీబుల్లా, సచివాలయసిబ్బంది వాలంటీర్లు పాల్గొన్నారు.

### వైభవంగా ఆంజనేయ స్వామి గుడి నిర్మాణ భూమి పూజ



అగ్ని న్యూస్,మార్కాపురం: శనివారము ఉదయము దేవస్థానము నందు ఆంజనేయ స్వామి గుడి నిర్మాణానికి భూమి పూజ ను దేవస్థానం చైర్మన్ పెనుగొండ కేశవరావు దంపతులు నిర్వహించారు. ముందుగా ఆలయ ప్రధాన అర్చకులు శ్రీపతి అప్పనాచార్యులు భూమి పూజ కార్యక్రమాలనునిర్వహించి స్వామివారి ప్రసాదం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో గొలమారు శ్రీనివాసరెడ్డి,శ్రీలక్ష్మీ చెన్నకేశవ స్వామి దేవస్థానం ధర్మకర్తల మండలి సభ్యులు,అభివృద్ధి కమిటీ సభ్యులు,స్వామి వారి గాలిగోపుర నిర్మాణానికి సహకరించిన దాతలు, చైర్మన్ చిర్లంచర్ల బాలమురళీకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.




# డిఎస్పీ కి శుభాకాంక్షలు తెలిపిన డా.కనకదుర్గ





అగ్ని న్యూస్, మార్కాపురం: మార్కాపురం డిఎస్పీ వీర రాఘవరెడ్డి ని, శ్రీశైలం దేవస్థానం దర్మకర్త డాక్టర్ చప్పల్లి కనకదుర్గ మర్యాదపూర్వకంగా కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు.శ్రీశైలం దేవస్థానం క్యాలెండర్,డైరీ ని అందచేశారు



# టి డి పి కుటుంబ సభ్యులకు ధన్యవాదాలు - కందుల

అగ్ని న్యూస్, మార్కాపురం: కనిగిరి లో జరిగిన మాజీ ముఖ్యమంత్రి, తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు చంద్రబాబు నాయుడు రా కదలిరా ఎన్నికల సమర శంఖారావం బహిరంగ సభకు మార్కాపురం నియోజకవర్గం నుండి ఎంతో కష్టించి వేలాదిగా తరలివచ్చి బహిరంగ సభను దిగ్విజయం చేసిన మార్కాపురం నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ నాయకులకు, కార్యకర్తలకు మాజీ ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి పేరు పేరునా ధన్యవాదాలు తెలిపారు. మీ అభిమానం వెలకట్టలేనిదనీ, మీ రుణం తీర్చుకోలేనిదనీ, వచ్చే ఎన్నికల అనంతరం రాబోయే తెలుగుదేశం ప్రభుత్వంలో ప్రతి ఒక్కరికి న్యాయం చేస్తానని మనస్సాక్షిగా మాట ఇస్తున్నట్లు కందుల తెలిపారు.




ప్రపంచం ఇప్పుడు మీ చేతిలో :
అగ్ని దిన పత్రికలో మీ ఇష్టమైన వారికి జన్మదిన శుభాకాంక్షలు తెలపండి
కేవలం 499/- మాత్రమే only soft copy




# ప్రవేట్ స్కూల్స్ అసోసియేషన్ అధ్వర్యంలో విద్యార్థులకు కెరీర్ ఓరియెంటెడ్ ప్రోగ్రామ్

అగ్ని న్యూస్,మార్కాపురం: పట్టణం లోని స్థానిక బచ్చు కన్వెన్షన్ నందు ఏ పి అన్ ఎయిడెడ్ ప్రైవేట్ మేనేజ్ మెంట్స్ అసోసియేషన్ మార్కాపురం యూనిట్ (అపుస్మా)ఆధ్వర్యంలో జనవరి 7 ఆదివారం ఉదయం కెరీర్ ఓరియెంటేషన్ ప్రోగ్రామ్ నిర్వహిస్తున్నట్లు అపుస్మా మార్కాపురం యూనిట్ అధ్యక్షుడు జి వి మల్లికార్జునరెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రముఖ మోటివేషనల్ స్పీకర్ పోకాల సుబ్బారెడ్డి పదోతరగతి పరీక్షలు రాస్తున్న విద్యార్థినీ, విద్యార్థులకు కొన్ని సూచనలను ఇస్తారని తెలిపారు. మానసిక ఒత్తిడికి గురి కాకుండా పరీక్షలను ఎలా ఎదుర్కోవాలి ,ఎలా చదవాలి ,ఎలా చదివితే పరీక్షలలో బాగా ప్రెజెంట్ చేయగలం ,పరీక్షా సమయాలలో ఎటువంటి ఆహారం తీసుకోవాలి , ఏ సమయాలలో విశ్రాంతి తీసుకోవాలి ,ఒక విద్యార్థి ఈ దశలో ఎలా మెలగాలి లాంటి ఎన్నో అద్భుతమైన విషయాలను విద్యార్థులకు తెలియచేస్తారు అన్నారు. పట్టణంలోని అన్ని పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, తోటి యాజమాన్య సోదరులు సహకరించి తమ విద్యార్థులను ఈ ప్రోగ్రామ్ కు తీసుకువచ్చి సద్వినియోగం చేసుకోవాలని అద్యక్షుడు జి వి మల్లికార్జునరెడ్డి తెలిపారు.



# మోటార్ సైకిల్ దొంగల అరెస్ట్

## - 6 మోటార్ సైకిళ్ళు స్వాధీనం




అగ్ని న్యూస్,మార్కాపురం: మోటార్ సైకిల్ దొంగలు అరెస్ట్ చేసి వారి వద్దనుండి ఆరు మోటర్ సైకిల్ ను స్వాధీనం చేసుకున్నట్లు సిఐ ఆవుల వెంకటేశ్వర్లు తెలిపారు.పట్టణంలో జరుగుతున్న వరుస మోటార్ సైకిల్ దొంగతనాలపై రాబడిన సమాచారం మేరకు మార్కాపురం పట్టణ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. ఎస్ఐ కి రాబడిన సమాచారం మేరకు శనివారం నలుగురు చట్టంతో ఘర్షణ పడిన బాలురని కస్టడీలోకి తీసుకోవడం జరిగిందని తెలిపారు. అంతే గాక వారి వద్ద నుండి మార్కాపురం పట్టణానికి చెందిన మూడు మోటార్ సైకిల్లు, మార్కాపురం రూరల్ చెందిన ఒక మోటార్ సైకిల్, పెద్దారవీడు పోలీస్ స్టేషన్ కి చెందిన ఒక మోటార్ సైకిల్, కంభం పోలీస్ స్టేషన్కు చెందిన ఒక మోటార్ సైకిల్ మొత్తం 6 మోడల్ సైకిలను వారి నుండి స్వాధీనం చేసుకొని వారిని జువైనల్ కోర్టు జడ్జి ముందు హాజరు పరిచినట్లు తెలిపారు. ఇందులో ఎటువంటి కాగితాలు చూసుకోకుండా తక్కువ ధరకు వస్తున్నావని దొంగతనంలోని మోటార్ సైకిళ్లను కొన్న వారిని కూడా ఈ కేసులలో ముద్దాయిలుగా చేర్చారు. ఎటువంటి కాగితాలు లేకుండా మోటార్ సైకిళ్లను కొనటం అమ్మటం చట్టరీత్యా నేరమని అటువంటి సమాచారం ఉన్న ఎడల వారిపై చట్ట ప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుందని సి ఐ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ కోటేశ్వరరావు,సిబ్బంది పాల్గొన్నారు.




Printed, Published & Owned by K.V.RAMANA RAO, APTEL 0548/01/1997 SV Printers - Markapur.(K.Rama Krishna- 9441533080/ 8309890844)